# కొత్త భాష నేర్చుకోవడానికి టిప్స్‌

## 1 ఒక సంకల్పం ఉండాలి

“కొత్త భాష ఎందుకు నేర్చుకోవాలని అనుకుంటున్నారో కారణాలను వరుసగా రాసుకోండి. నేర్చుకోవడం మీ వల్లకాదు అనిపించినప్పుడు వాటిని ఒకసారి చూడండి.” —సెరీన.

మీరు ఏ భాష నేర్చుకోవాలని అనుకుంటున్నారు? ఎందుకు?

భాష:

కారణం లేదా కారణాలు:



## 2 సహాయం తీసుకోండి

“నేను స్పానిష్‌ నేర్చుకుంటున్నప్పుడు, నాతోపాటు నేర్చుకుంటున్న ఇంకొంతమంది నాకు మద్దతిచ్చేవాళ్లు. మేము ఒకరినొకరం ప్రోత్సహించుకునేవాళ్లం. వాళ్లకు ఏ సవాళ్లు ఎదురయ్యాయో, వాటిని ఎలా అధిగమించగలిగారో అడిగి తెలుసుకునేదాన్ని.”—హెలన.

కష్టంగా అనిపించినప్పుడు మీకు సహాయం చేయగల కొంతమంది పేర్లు రాసుకోండి.



“మీకు భాష బాగా రావాలంటే మీరు ఆ భాషతో బాగా పరిచయం ఏర్పర్చుకోవాలి.”—క్రిస్టఫర్.



www.jw.org © 2017 Watch Tower Bible and Tract Society of Pennsylvania

# 3 నిరుత్సాహాన్ని తరిమేయండి



మీ గమ్యాన్ని తేలిగ్గా చేరుకోవడానికి, నిరుత్సాహాన్ని దరిచేరనివ్వకుండా చేయడానికి ఎలాంటి చిన్న లక్ష్యాలు పెట్టుకోవచ్చు?

“ఒక సమయంలో మీకు భాష పూర్తిగా వచ్చినట్లు అనిపిస్తుంది. కానీ ఆ మరుసటి రోజే అసలు మీకేమి రాలేదనిపిస్తుంది.”
—వివీయన్.

“ఇతరులు మీకన్నా త్వరగా నేర్చుకుంటుంటే బాధపడకండి. అందరూ ఒకేలా ఉండరు.”
—థామస్.

# 4 రోజూ ప్రాక్టీస్ చేయండి

కొత్త భాష నేర్చుకోవడానికి ప్రతీరోజు మీరు ఎంత సమయం గడపగలరో రాసుకోండి.

“మీరు ఎంత ఎక్కువ కష్టపడితే, అంత త్వరగా నేర్చుకుంటారు. ఒకవేళ తక్కువ కష్టపడితే, నిదానంగా నేర్చుకుంటారు.”
—డ్యాన్‌యెల్.

| సోమవారం | మంగళవారం | బుధవారం | గురువారం | శుక్రవారం | శనివారం | ఆదివారం |
|---|---|---|---|---|---|---|
| | | | | | | |



www.jw.org © 2017 Watch Tower Bible and Tract Society of Pennsylvania

## 5 వాళ్ల సంస్కృతికి అలవాటు పడండి

మీరు నేర్చుకుంటున్న భాషకు చెందిన ప్రజల సంస్కృతికి అలవాటుపడాలంటే మీరేమి చేయాలి?

“నేను నేర్చుకుంటున్న భాష మాట్లాడే ప్రజల గురించి నేను తెలుసుకోవడానికి ప్రయత్నిస్తాను. వాళ్లు పనులు ఎలా చేస్తారో, ఏమి తింటారో, ఎలాంటి మ్యూజిక్‌ వింటారో నేను గమనిస్తాను. భాష నేర్చుకోవడమంటే కేవలం ఆ భాషలో మాట్లాడడం మాత్రమే కాదు ఇంకా ఎన్నో విషయాలు నేర్చుకోవాల్సి ఉంటుంది.”—అలెక్సస్‌.

## 6 ఆ దేశానికి వెళ్లండి

“మేము చిలీలో ఎనిమిది నెలలు ఉన్నాం. అక్కడ రోజంతా కేవలం భాష వింటూనే స్పానిష్‌ భాష త్వరగా నేర్చుకున్నాం.”—నాటాష.

ప్రపంచంలో మీరు ఏ ప్రాంతానికి వెళ్లాలనుకుంటున్నారో మ్యాప్‌లో గుర్తుపెట్టండి.



మీరు వేరే దేశానికి వెళ్లగలిగినా, వెళ్లలేకపోయినా మీరు నేర్చుకుంటున్న భాష మాట్లాడే ప్రజలు ఉన్న చోటుకు వెళ్లగలరేమో ఆలోచించండి.

“సమయం తీసుకొని ఆ భాషలో చదవండి, రాయండి, మాట్లాడండి, దాన్ని వినండి. మీరు భాష మీద పట్టు సాధించాలంటే, ఈ నాలుగు పనులు చేయాల్సిందే.”—ఏలసన్‌.



www.jw.org © 2017 Watch Tower Bible and Tract Society of Pennsylvania